**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 28 ఆగష్టు, 2024.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**విషయం: గ్రూప్ -1 ప్రిలిమ్స్ నుండి మెయిన్స్‌కి 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని కోరుతూ...**

అయ్యా,

2024 మార్చి 17న నిర్వహించబడిన గ్రూప్-1 ప్రిలిమ్స్ నుండి మెయిన్స్‌కి 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని కోరుతున్నాను.

గ్రూప్ -2, డిప్యూటీ డీఈఓ పోస్టుల ఎంపికలో 1:100 విధానాన్ని అనుసరించారు. దీనినే గ్రూప్-1 ఎంపికలో కూడా కొనసాగించడం ఉపయోగకరంగా ఉంటుంది. గ్రూప్ -2, గ్రూప్ -1 పరీక్షలకు మధ్య సమయం తక్కువగా ఉండడం, ప్రశ్నాపత్రంలో అనువాద సమస్యలు, కేవలం మూడు వారాల వ్యవధిలోనే రెండు పరీక్షలు జరగాయి. వాటితో పాటు ఎన్నికల ఒత్తిడి, గ్రూప్ -1 సిలబస్‌ను రివిజన్ చేయలేకపోవడం, కొత్త సిలబస్ అనిచెప్పి పాత సిలబస్‌లోనే ప్రిలిమ్స్ పరీక్షలు పెట్టడంతో అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. అభ్యర్థుల జీవితాలకు సంబంధించిన అంశం కాబట్టి ప్రభుత్వం దీనిపై వెంటనే సాధ్యాసాధ్యాలను పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నాను.

**(వి. శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి